# యువతే భవితను మార్చేది!

వీధిలోంచి ఇంట్లోకీ— ఇంట్లోంచి వీధిలోకీ ఆందోళనగా తచ్చాడుతున్నాను. అమ్మాయి రాధ ఆఫీసునుంచి ఇంటికి సాయంత్రం ఆరయ్యేసరికల్లా రాకపోతే నా గుండెల్లో ఏదో గుబులుగా వుంటుంది. ఉండదామరి ! నా కదీ—దానికి నేనూ తప్పించి మాకీలోకంలో ఎవరూ లేరు.





పెయ్యేటి రామలక్ష్మి

రాత్రి పది కావస్తోంది. గుమ్మంలో కారు హారన్ మోగింది. కంగారుగా వీధిలో కెళ్లాను. నేను ఆశ్చర్యపడేలా... అమ్మాయి రాద కార్లోంచి చెంగున లేడిపిల్లలా దూకింది. కిలా కిలా నవ్వుతోంది. కార్లో ఉన్నతనికి చెయ్యూపుతూ— 'టా...టా...' 'ఛీరియో'లు చెబుతోంది. గాల్లోకి ముద్దులు పాస్ చేస్తోంది. స్ట్రీట్‌లైటు కాంతివంతంగా వుండడంతో కార్లో ఉన్నమనిషి నాకు స్పష్టంగా కనిపించాడు. అతను ఫుల్ సూట్‌లో చాలా దర్పంగా వున్నాడు. అతనో కోటీశ్వరుడని చూడగానే ఎవరైనా చెపేస్తారు. అతనందగాడు కాకపోయినా అనాకారి మాత్రం కాదు. ఆ ముఖం

ఎక్కడో చూసినట్లనిపిస్తోంది. కాని, గుర్తుకు రావడల్లేదు. అతను కారు దిగలేదు. కార్లోంచి ఈలేశాడు. చెయ్యూపాడు. కారుని బ్యాక్ చేసి డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిపోయాడు.

అమ్మాయి రాధ కూనిరాగం హమ్ చేస్తూ చేతిలో వ్యానిటీ బ్యాగ్‌ని విసురుగా ఊపి భుజాన్నేసుకుంది. గుమ్మంలో కొచ్చి నన్ను గట్టిగా వాటేసుకుంది. నా ముఖమంతా ముద్దుల్తో ముంచెత్తింది. ఫెళ్లుమని బిగ్గరగా నవ్వింది.

నాకొక్కసారిగా వొళ్లు గగుర్పొడిచింది. చుట్టుపక్కలవాళ్లు చూస్తున్నారనే భయంతో, అమ్మాయి నొక్కుదుట్న ఇంట్లోకి లాక్కుపోయి తలుపు గడియెట్టాను.

అమ్మాయి రాధింకా అలాగే నవ్వుతోంది. ఎంతో కృతకంగా వికృతంగా వుందా నవ్వు ! ఈ రకంగా నా రాధ న్నేనెప్పుడూ చూళ్లేదు. ఎవరో కొత్తవాళ్లని చూస్తున్నట్లుంది. ఆపాద మస్తకం వణికిపోయాను. జరక్కూడందే మైనా జరిగిందేమోనని భయపడ్డాను.

అతికష్టంమీద నవ్వు నాపుకుంది రాధ. 'అమ్మా !... ఆ జిత్తులమారి నక్క... నన్ను ప్రేమిస్తున్నాట్ట !... పెళ్లి చేసుకుంటాట్ట ! !', మళ్లీ అదే నవ్వు !?

"ఏవిటే రాధా! నీకేమైనా పిచ్చెక్కిందా?" వీలైనంత తక్కువ స్థాయిలో అంటూ అమ్మాయిని భుజాలపట్టి కుదిపేశాను.

"అమ్మా! నాకు పిచ్చెక్క లేదమ్మా! ఆకార్లో వాడికే పిచ్చెక్కిందమ్మా! నా అందం చూసి పిచ్చెక్కిందమ్మా! మొదట్లో వాణ్ణి నేను డబ్బు పిచ్చాడు మాత్రమేననుకున్నానమ్మా! కానిప్పుడు వాడు మదపిచ్చాడని కూడా తెల్సిందమ్మా! రెండు లక్షల కట్నమాసించి చదువూ—సంస్కారం లేని ఓ అనాకారిని పెళ్లాడాడమ్మా! డబ్బు పిచ్చి కుదిరి ఇప్పుడందమైన అమ్మాయిల పిచ్చి పట్టుకుంది. ఆ రోజుల్లో పెళ్లిచూపుల్లో నన్ను చూశాడే... వాడే వీడు! తండ్రి మాటలకు కట్టుబడి కట్నం మోజులోపడి నన్ను కాదన్నందుకు ఇప్పుడేడుస్తున్నాట్టమ్మా! నన్ను తన రెండో పెళ్లాంగా గానీ, ఉంపుడుకత్తెగా గానీ చేసుకుంటాడట! నేను కాదంటే చచ్చిపోతాట్ట! నన్ను పెళ్లాడడం కోసం 'ఇస్లాం' మతం తీసుకుంటాడుటమ్మా! రాధ కనుకొలకుల్లోంచి జారిన ఆ రెండు కన్నీటిబొట్లూ నా చూపుల్నించి తప్పించుకోలేదు.

ఏ వయసుకు తగ్గ ముచ్చటా వయసులో నా కూతురికి జరిపించలేకపోయిన నా నిస్సహాయత చెంపమీద ఛెళ్లున కొట్టినట్టయింది. గుండె చీల్చే ఆవేదనతో నా నోరు పెగల్లేదు.




వదినగారు, ఏంటి! మీ చీర అలా తళతళా మెరుస్తుంది. మీరు, నేని వాడేది ఒకే రకమైన సబ్బేగా! మీ చీర మీరు ఉతుక్కుంటే, నా చీరను మా ఆయన ఉతుకుతారు. అదీ తేడా! అసలు విషయం చెప్పింది పక్కింటావిడ

ఎస్. అశోక్,
పత్తిపల్లి

అతికష్టంమీదడిగాను —"అయితే రాధా, మువ్విప్పుడేం చేద్దామనుకుంటున్నావ్?" అని.

నా ప్రశ్నకి రాధ కళ్లు చెరువులయ్యాయి. వెక్కి వెక్కి ఏడవసాగింది. నా మాతృహృదయం కరిగింది. నా చిట్టితల్లిని గుండెకు హత్తుకున్నాను. ఒళ్లంతా నిమిరి ఓదార్చాను. రెండు మూడు నిముషాలలాగే రాధ నా గుండెమీద సేద తీర్చుకుంది. ఆ తర్వాత... కళ్లు తుడుచుకుంది. శ్వాస ఎగబీల్చింది. కసిగా తల విసిరింది. ఇప్పుడు రాధ కళ్లలో నీళ్లు లేవు. ఆ కన్నీళ్ల స్థానంలో కోపం చోటు చేసుకుంది.



అబ్బే మీరు డైటింగ్ చెయ్యక్కర్లేదమ్మా... రోజంతా కదలకుండా టీవీ ముందు కూర్చోటం మానేసి కాస్త తిరుగుతుండండి చాలు!! సలహా ఇచ్చాడు ఓ ఉత్తమ టీవీ ప్రేక్షకురాలికి ఆ డాక్టర్!

జె.ఎం. విశ్వనాథ్
బెలకల్లు

"అమ్మా! ఇంతవరకూ నీ కూతురే తప్పూ చెయ్యలేదమ్మా! ఇప్పుడు వాడు నన్నాలోచించుకోమని రెండు మూడు రోజులు టైమిచ్చాడమ్మా! నన్నో ఫైవ్‌స్టార్ హోటల్‌కి తీసుకెళ్లి తన పుట్టిన రోజంటూ డిన్నరిచ్చాడమ్మా! అక్కడే ఈ విషయం చెప్పాడు."

"హు! మన దగ్గర్లేని డబ్బు ... తమ దగ్గరుందనే గర్వంతో చదువూ, సంస్కారం, అందం ఇవేవీ లేని ఓ ఆడది వాణ్ణి కొనుక్కుంది. ధనగర్వంతో భర్తల్ని వేలంపాటలో కొనుక్కునే ఆడాళ్లకి బుద్ధొచ్చేలా చేస్తానమ్మా! ఇప్పుడు వీడ్ని నా వెంట తిప్పుకుని తన పెళ్లానికి విడాకులిప్పిస్తానమ్మా! వీడిని బికారిని చేసి మరొకడిని వెళ్లాడుతానమ్మా! వీడిని నాశనం చేసి ... ఆపైన మరొకడిని, మరొకడిని —అలా అందరనీ నాశనం చేస్తూ పోతాను."

రాధ హిస్టీరిక్‌గా మారింది. పగలబడి నవ్వుతోంది. అంతే! ఆమె చెంప ఛెళ్లు మంది.

ఏనాడూ చెయ్యి చేసుకోని నేనిలా చేసినందుకు సిగ్గుపడ్డాను. కూతుర్ని కొట్టిన చేతిని చూసుకుంటూ, అగే ఆ చేతిలోనే ముఖం దాచుకునేడ్చేశాను. నేనేం చెయ్యలేను. నేను పూర్తి నిస్సహాయురాల్ని.

నేనలా ఎంత సేపేడుస్తూండిపోయానో నాకేతెలీదు. తలెత్తిచూస్తే రాధక్కడ్లేదు. కొట్టినందుకు కోపం తెచ్చుకునుంటుందనుకుని బాధపడ్డాను. గదిలోకెళ్లి చూశాను. మంచంమీదలాగే ఆఫీసు బట్టల్తో పడుకునుంది. నేనేం మాట్లాడలేదు. కామ్‌గా ఇవతలిగదిలో కొచ్చేశాను.

గతం నాకళ్ళముందు గిర్రున తిరుగుతోంది. చేతికందొస్తాడనుకున్న చెట్టంతకొడుకు, ఎమ్.ఎ. గోల్డు మెడలిస్టు. కేవలం అగ్రవర్ణంలో పుట్టిన కారణంగా.. ఓబీదాడి కొడుకైన కారణంగా... ఉద్యోగం దొరక్క... ఆవేశంగా నక్సలైట్లలో చేరడానికెళ్లాడు. మళ్లీవాడికి దేశాన్ని బాగుచేసే మార్గం అది కాదనిపించుంటుంది. లేకపోతే, వాళ్ల సిద్ధాంతాలు వీడికి నచ్చలేదేమో? ! రిజర్వేషన్లకు వ్యతిరేకంగా క్షణికావేశంలో నడిరోడ్డుమీద ఆత్మాహుతి చేసుకున్నాడు. ఇప్పుడు అమ్మాయి రాధ కూడా అంతే ! క్షణికావేశంతో ఊగిపోతోంది ! సమాజంమీద కోపంతో బుసకొడుతున్న పాములా వూగిపోతోంది. 'ఏమిటీ ఆవేశాలు? ఎందుకీ ఆవేశాలు? ఆవేశం వల్ల అనర్థం తప్పించి మరేముంటుంది? !అసలు వీళ్లు మాకుపుట్టిన వాళ్లేనా? మాభార్యాభర్తలిరువురిలో లేని ఆవేశంవీళ్లలో ఎలావచ్చిం

ది?మనిషి చేతకాని తనం వల్ల ఆవేశం పుడుతుందా? ఈర్ష్య — అసూయా ద్వేషాలవల్ల ఆవేశం వస్తుందా? ! దీనిక్కారణం సమాజంలోని పరిస్థితులా? జనాభా పెరుగుదలా? ! ఏమిటి? !, నాకేంపాలుపోలేదు.

మావారు !... ఆయవెంతో సహనశీలి. పదిపచారీ కొట్లలో పద్దులు రాసి సంపాయించేవారు. నేను కూడా ఆయనకి చేదోడువాదోడుగా గౌన్లూ — బ్లౌజులూకుట్టి సంపాదించేదాన్ని. తిండే తిన్నామో— పస్తులే వున్నామో ఎవరికీ తెలీకుండా గుట్టుగా ఆత్మాభిమానంతో బతికాం. చెట్టంత కొడుకు చావు ఆయన మనస్సుని దొలిచేస్తున్నా.. ఆయనన్న మాటలిప్పటికి నాకుగుర్తే ! 'ప్రభుత్వోద్యోగం లేకుంటే బతకలేమనుకునే వాళ్లూ, అగ్రకులంలో పుట్టడమే ఒక మహాపరాధంగా భావించే వాళ్లూ ఈ లోకంలో బతకడానికనర్హులు ! ? నాకు ప్రభుత్వోద్యోగముండే ఇన్నాళ్లూ నేనీ సంసారాన్నీదానా? పిల్లల కింత పెద్దచదువులు చెప్పించానా? ! చెప్పు కాంతం ! చెప్పు! ! బతుకు భయంతో జీవచ్ఛవంలా బతికేకన్నా వాడుచావడమే మంచిది', అన్నారు.

ఆ తర్వాతాయన కూతురుకుద్యోగం వచ్చిందనే ఆనందాన్ని చవిచూడకుండానే దేవుడి పిలుపందుకు వెళ్లిపోయారు. సామాన్య మధ్యతరగతి జీవిగా పుట్టి మధ్యతరగతి జీవిగానే చచ్చిపోయారు. ఏనాడూ ఆయన ఆత్మవంచన చేసుకుని అవినీతికి పాల్పడలేదు. తను నమ్మిన సిద్ధాంతాల్నీ ఆదర్శాల్నీ వదులుకోలేదు.

ఇప్పుడు నాకనిపిస్తోంది. 'తప్పకుండా ఇదినేటి సమాజ పరిస్థితుల ప్రభావమేనని. నేటి యువతలో ఈర్ష్యాసూయాద్వేషాలు రగులుకొని అశాంతీ — అలజడుల్ని సృష్టిస్తున్నాయి. నేటి యువతీ యువకులు అందని కోరికల్ని కోరుతున్నారు. వారి వింత కోరికలు వికృత రూపందాల్చి వికటాట్టహాసాలతో కరాళ నృత్యాలు చేస్తున్నాయి. తీరని వాళ్లకోరికలకి వాళ్లే బలైపోతున్నారు. యువతకొచ్చిన ఈ అనారోగ్యం సమాజానికెంతో చెరుపు చేస్తుంది. నేటి యువతలో వచ్చిన — వస్తున్న మార్పులకి సమాజంలోని మనమందరం బాధ్యత వహించాలి. దీనికి ఏదో ఒకవిధమైన పరిష్కారమార్గాన్ని త్వరలో వెతకాలి. మధ్యతరగతి వారు ఎవరికి వారే ఆలోచించుకుని తమకు చేతనైనంత చేయూతనీ, ఆత్మస్థైర్యాన్నీ యువత కందించాలి. తప్పదు?'', ఆలోచిస్తున్నాన్నేను.

మర్నాడు... రాత్రేం జరగనట్లే అమ్మాయి ముఖమెంతో ప్రశాంతంగా ఉంది ! నేను సమయం కనిపెట్టి మెల్లిగా అమ్మాయికి నచ్చచెప్పాను.




డాక్టర్ గారూ! నాకు రోజూ నిద్ర సరిగా రావడంలేదు. ఏం చేయమంటారు సార్!

నిద్ర పోవడానికి ముందు ప్రశాంతమైన మనస్సుతో ఉండడానికి ప్రయత్నించండి. మంచి వాసన — మెత్తటి పరుపు — మెత్తటి తలగడలు — అన్నీ శుభ్రంగా ఉండాలి. అప్పుడు నిద్ర బాగా వస్తుంది.

వీటన్నింటినీ ఆఫీసులో ఎలా అమర్చుకోవాలి? అని అడిగాడు ఉద్యోగి!

చాగాపురం నాగేశ్వరరావు
గద్వాల్

'అమ్మా రాధా ! నీకు తెలుసుగా? నాదీ మీ నాన్నదీ ప్రేమ వివాహమమ్మా ! అందువల్ల మీ నాన్నకీ నాకూ, ఇటు పుట్టింటితోనూ అటు అత్తింటితోనూ సంబంధాలు తెగిపోయాయమ్మా. అయినా మేమేమీ అధైర్యపడలేదు. జీవితం జీవించడానికనుకున్నాం ! బ్రతుకు బ్రతకడానికనుకున్నాం ! చేతనైనంత వరకూ ఇరుగుపొరుగులకి విద్యాదానం చేశాం. జీవితంలో ఎప్పుడూ కోటీశ్వరులమవ్వాలనిగానీ, ప్రజల్లో ఏదో గుర్తింపు పొందాలని గానీ అనుకోలేదు. మా బతుకేదో మేం బతుకుతూ తోటివారికి సాయపడడంలోనే ఆనందముందనుకున్నాం. నిజానికారోజుల్లో మాప్రేమ వివాహం ఒక విప్లవాత్మకమైన మార్పేనమ్మా ! జీవితం ఎప్పుడూ స్థంభించిపోకూడదు. నిత్యనూతనంగా కళకళలాడుతూ స్రవంతిలా సాగిపోవాలి. నువ్వేదో కట్నపిశాచపు కోరల్ని పీకాలని, నువ్వు తీసుకోవాలనుకుంటున్న నిర్ణయం విప్లవాత్మకమైందనుకుంటున్నావు' అమ్మాయి నా మాటల్ని ఆలకిస్తోందో లేదోనని క్షణం సేపాగాను.

ఆ తర్వాత మళ్ళీ చెప్పటం ప్రారంభించాను. 'సాటిస్త్రీని సోదరిగా భావించాలమ్మా ! డబ్బుతో తమ కూతుళ్లకు పోటీపడి అబ్బాయిల్ని కొనే రుగ్మతని తొలగించే పద్ధతిది కాదమ్మా ! డబ్బుతో అబ్బాయిని కొనే సాటి స్త్రీ కన్నా, డబ్బు కమ్ముడయ్యే అబ్బాయిల్ని తప్పు పట్టాలమ్మా ! డబ్బు కోసం ఒకళ్లనీ, ;ప్రేమకోసం మరొకళ్లనీ, పెళ్ళి పేరిట మరొకళ్లనీ నయవంచన చేసే మగాళ్ల భరతం పట్టేమార్గం మరోటుందమ్మా ! ముందు స్త్రీలందరూ ఐకమత్యంతో మెలగాలి. సాటి స్త్రీ కేనాడూ ద్రోహం తలపెట్టాలనాలోచించకూడదు. నువ్వతడ్ని పెళ్లి చేసుకుంటాననడం కొరివితో తలగోక్కోవడం లాంటిది. దానివల్ల నీకే ప్రయోజనం లేకపోగా ఆ అమ్మాయి మానసిక క్షోభకు కారణమవ్వుతావు. ఇంకితన్నేదో నువ్వు నాశనం చెయ్యాలనుకుంటున్నావే? ! అది కల్లోని మాట. అతనో దుష్టుడు. దుష్టులకి దూరంగా వుండడం కన్నా మరో ఉత్తమమైన మార్గం లేదు. ప్రతి స్త్రీ హెచ్చు సంపాదనా పరుడికోసం ఎగబడడం మానుకోవాలి. నగా నట్రలపై వ్యామోహాన్నొదులుకోవాలి. నువ్వు చదువుకున్న దానివి. సంస్కారం గల దానివి. ఉద్యోగాలలో ఇలాటి గుంటనక్కల్లాటి ఆఫీసర్లనించెలా తప్పించుకోవాలో తెలిసిందానివి. నీకొచ్చే జీతంతో నువ్విప్పుడు పదిమందిని సామాన్యంగానైనా పోషించగలదానివి. సవ్యంగా ఆలోచించుకో ! నేన్నీకేం అడ్డు చెప్పను. నీకు ధైర్యముంటే... చావ వుంటే... కుల మత భాషా భేదాల్తో నిమిత్తంలేని చదువున్న సంస్కారవంతుడైన నిరుద్యోగిని చూసి పెళ్ళి చేసుకో ! ఆవిధంగా మన మధ్య తరగతి కుటుంబంలోని మరోమనిషికి తిండిపెట్టినదానివవుతావు. కాని నువ్వేదో ఆదర్శవంతురాల్ననీ ఘనకార్యమేదో చేశాననీ అనుకోకూడదు. భర్తనిరుద్యోగాన్ని చిన్నచూపు చూడకూడదు. మన మధ్యతరగతి వాళ్లం ఒకరికొకరు సాయంచేసుకున్నామనే అనుకోవాలి మనిషికి సంతృప్తికి మించింది మరోటుండదమ్మా ! నీ అన్నయ్య పెట్టిన కడుపు కోత గాయం ఇంకా మానలేదమ్మా ! ఇప్పుడు నువ్వు కూడా నాక్కాకుండా పోతే నేనేం చెయ్యలేనమ్మా ! ఒక ఆధునిక యువతిగా నువ్వే ప్రస్తుత సామాజిక పరిస్థితుల నర్థంచేసుకుని భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు మంటగలవకుండా మరో నూతన పంథా నావిష్కరించాలమ్మా ! అదే... నేను చెప్పే నిరుద్యోగ యువకుడ్ని పెళ్ళాడ్డం. ఇంతకన్నా ఎదిగిన కూతురికి నేనే సలహా ఇవ్వలేను. ఆ పైన నీ ఇష్టం ! !' అని చెప్పి నా హిత బోధని ముగించాను.

అమ్మాయి రాధ నా మాటలకి రియాక్టయిందో లేదో కాలమే నిర్ణయిస్తుసందనూరుకున్నాను.

పది హేను రోజుల తర్వాత... కుప్పతెప్పలుగా ఫోటోలతో సహా నిరుద్యోగ యువకుల నుంచొస్తున్న అప్లికేషన్లని చూశాక అర్థమైంది. అమ్మాయి రాధ న్యూస్‌పేపర్లో మాట్రిమోనియల్ కాలమ్‌లో ప్రకటనిచ్చిందని ! ఇప్పుడు నా మనస్సు కెంతో హాయిగా పూరటగా వుంది. మధ్య తరగతి వారే బాధ్యతల్ని గుర్తిస్తారనీ, మానవహక్కుల్ని పరిరక్షిస్తారనే నా నమ్మకం వమ్ము కాలేదని సంతృప్తి చెందాను. ●